The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౬

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) MONDAY 2-10-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆశ్వయుజశు॥ ౧౪ సోమవారము ౨-౧౦-౧౯౩౩ { సంచిక ౪౧

హిందూమతమును రక్షించిన సామ్రాజ్యము

౧౯౩౬ లో విజయనగర సామ్రాజ్య శతవార్షికోత్సవము

జి. యస్. మొఖాసీ, హుబ్లి

ప్రపంచమందు గొప్ప సామ్రాజ్యములలో నొకటియగు విజయనగర సామ్రాజ్యము యొక్క ౬ వ శత వార్షికోత్సవము ౧౯౩౬ లో జరుగగలదు.

ఆసామ్రాజ్యమే లేకయుండినచో ఉత్తర దేశమునుండి మహమ్మదీయుల దండయాత్రల ధాటికు తాళజాలక దక్షిణ హిందూ దేశమందలి హిందూ నాగరకత నశించియుండెడిదని చరిత్ర వేత్తల అభిప్రాయమై యున్నది.

ఈశత వార్షికోత్సవమును కర్ణాటక దేశమందు నేటి హంపి యుండు స్థానమున తగిన విధమున జరుపుటకు తలచియున్నారు.

అట్లు జరుపుటకు చేయవలసినపనుల ఏర్పాట్లను ప్రారంభించుటకు ద్రవ్యసహాయము కావలెనని ఈక్రింది వ్యాసకర్త ప్రజలను ప్రార్థించుచు ఆసామ్రాజ్యముయొక్క వృద్ధిక్షయములను సంక్షిప్తముగా వర్ణించుచున్నాడు.

హిందువుల పవిత్రగ్రంథములలో పంపాక్షేత్రమని ప్రసిద్ధికెక్కిన హంపిగ్రామము దక్షిణ కాశి (Benares of South India) అని ఎంచబడుచున్నది. విరూపాక్షస్వామికి స్థానమైన పుణ్యక్షేత్ర మగుటంజేసి బహుకాలమునుండి అది హిందువులకు యాత్రాస్థలమై యున్నది.

ఈస్థలము వానకొని తుంగభద్రానది కొండలగుండా ను తిప్పలగుండాను ప్రవహించుచున్నది.

హంపి బళ్లారిలో యం. అండ్ యస్. యం. రైల్వే యొక్క హుబ్లి-గుంటకల్లు రైలుమార్గమునందు హాస్పెట్ జంక్షనుకు ౭ మైళ్ల దూరములో నున్నది. విద్యారణ్యులవారి తపస్సు చేయగా భువనేశ్వరి అధిక్షేశి మెచ్చి దేశక్షేమ లాభము లకు బంగారువర్షము కురిపించినదని యుదహరించెదని పురాణగాథవలన తెలియుచున్నది.

అదంతయు ఎట్లున్నను, విద్యారణ్యులవారు తమ జీవితకాలమునందు చేసినపని కర్ణాటకదేశము భారతీయ పరిజ్ఞానమునకును చరిత్రమును చేసిన గొప్పకైంకర్యములలో నొకటి యని పరిగణింపబడుచున్నది. నేటికిని విద్యారణ్యమునీంద్రుడును వారుస్థాపించిన విజయనగర సామ్రాజ్యమున్ను ఇండియాలోనంతటను గౌరవదృష్టితో చూడబడుచున్నారు. ఈ మహాసామ్రాజ్యముయొక్క సృష్టియు అభివృద్ధియు ఇండియా దేశముయొక్క చరిత్రలో చాలా ముఖ్యమైన విషయములు. అవిలేనిచో మహారాష్ట్రుల అభ్యుదయము యిప్పుడియుండినంత సుళువుగా ఫలవంతమై యుండెడిదికాదు అవి రెండును వందల యేండ్లకంటెపైగా అవ్యక్తముగా పనిచేసినవి.

విద్యారణ్యులవారికి ఎక్కువ గురుభక్తిగల శిష్యులు హరిహర, బుక్క అనువారు ఇద్దరు సాహసోపేతులగు సోదరులుగలరు. వారు తమ గురువుగారి ఆత్మశక్తిప్రేరితులై కర్ణాటక మహాసామ్రాజ్యమును స్థాపించిరి. ఈ సామ్రాజ్యమునకు ముఖ్యనగరము నేర్పరచి దానికి తమ గురువుగారిపేరు ననుసరించి విద్యానగరమని నామకరణము చేసిరి. దానికే విజయనగరమనికూడ ప్రసిద్ధిగలదు. అది హంపికి సమీపమున నున్నది. ఆసామ్రాజ్యమునకు ౧౩౩౬లో పునాదివేయబడెను. మొదటిరాజు హరిహరుడు.

ఈసామ్రాజ్యమును మూడు రాజవంశములు రెండువందల ముప్పదిసంవత్సరముల కాలము పరిపాలించెను. దేవరాయుని పరిపాలనము (౧౪౧౯-౧౪౪౪) లో వరుసగా ఒకదాని వెంబడి నొకటి, ఈవిధముగ శత్రువులతో యుద్ధములు ముఖ్యవిషయము. అయినను ప్రజలు తమ ఐహిక సంపదలు వృద్ధిచెందుచుండ పరస్పరానురక్తులై నివసించుచుండిరి. కళకళలాడు ప్రజలతోను, పెద్దపెద్దగోడలతోను, రాచనగరులతోను టంకసాలలతోను, ధనపూర్ణములైయున్న బజారులతోను విజయనగరమే ప్రపంచమందంతటిలో పెద్దదైన నగరముగ నుండెను."

విజయనగరప్రభువులలో శ్రీ కృష్ణదేవరాయలు (౧౫౦౯—౧౫౩౦) గొప్పవాడు. వారి పరిపాలనలో ఆసామ్రాజ్యముయొక్క సరిహద్దులు ఉత్తరమున ఒరిస్సావరకును, దక్షిణమున సిలోను (లంక) వరకును, తూర్పు పశ్చిమములందు సముద్ర పర్యంతమును వ్యాపించియుండెను. ఆకాలమున సామ్రాజ్యముయొక్క కీర్తి మార్తాండుని కరణి యుండెను. దానిపేరు ఇండియాయొక్క సరిహద్దులను దాటి ఏషియాను యూరోపాను వ్యాపించియుండెను. ఆకీర్తియు సంపదయు దూరదూర దేశములనుండి వర్తకులను యాత్రికులను ఆకర్షించుచుండెను.

కడపటి రాజగు రామరాయుడు దక్షిణ దేశమందలి ఐదు మహమ్మదీయ రాజ్యములు ఏకమైయుండి తళ్లికోట యందు ఒక్కడే వాటి అన్నిటితో పోరాడవలసివచ్చెను ఈయుద్ధము ౧౫౬౫ లో జరిగెను. అకారణ శత్రుసేనలు సామ్రాజ్యసేనలను ఓడించెను. రామరాయుడు యుద్ధభూమి యందే హతుడయ్యెను.

ఈ ఓటమితర్వాత జరిగిన దానిని సంపూర్ణముగా వర్ణింప వీలులేదు. జయముపొందిన మహమ్మదీయసేన విజయనగరముపైపు పోయెను. "వారు ప్రజలను కనికరములేక చంపిరి. దేవాలయములను రాచనగరులను పగులగొట్టిరి. మరియు రాజ నివాసముపై చాల మొరటుగా కసిదీర్చుకొనిరి. అభివృద్ధి ముందొకప్పుడు రాజభవనములతో శోభిల్లుచుండిన ప్రదేశము పై యిప్పుడు రాళ్లతో కట్టబడిన దేవళములును గోడలును కొన్ని తప్ప మరిఏమియు గానిలేక పాళెము పుట్టలు కుప్పనమాత్రము గుర్తుగానున్నది. ప్రపంచ చరిత్రలో ఇదివరకెన్నడును అటువంటి శోభాయమానమైన నగరమునకు అంత ఆకస్మికముగా అంతనాశము యిదివరకెన్నడును చేయబడలేదు. ("The Forgotten Empire"—sewell-) అంతట ఆ సామ్రాజ్యము అంతమయ్యెను.

విజయనగర సామ్రాజ్యము స్థాపించినది మొదలుకొని ౧౯౩౬ వరకు ఆరువందలయేండ్లు పూర్తి యగును. ౧౯౩౬ లో కన్నడీయులు విజయనగరములో ఆ సామ్రాజ్యమునకు అ

గినట్లు దాఖలాపన ఉత్సవ (క్రోత్సవము జరుపబడెను. ఈ ఉత్సవము జరుగు రోజులలో విజయనగరమును ప్రేమతో స్మరించువారు ఇండియాలో అన్ని భాగములనుండి అచటికి తప్పక రాగలరు. ఇప్పటినుండియే మనము డబ్బు ప్రోగుచేయుటకు శ్రద్ధతో యత్నించవలెను.

ఈవిషయమును ఉత్తరకర్ణాటకమందు కొందరు ప్రసిద్ధులు ఇప్పటికే గ్రహించి కొన్నిపొడిగా పనిచేయుటకు ప్రారంభించినారు. ఈవిషయములో హుబ్లినాయకత్వము వహించినది. దేశభాషా పత్రికలలో ఈవిషయమునుగూర్చి వ్యాసములువచ్చుచునే యున్నవి. విజయ నగరస్మారక సంఘము మొదట హుబ్లీలో ఒకకమిటీ ఏర్పడినది. బెల్గాం, ధార్వార్ గదగ్ — ఇవికూడ అటువంటి కమిటీలను ఏర్పరచుటలో నిమగ్నులైయున్నవి. కర్ణాటక నందలి తక్కిన జిల్లాలుకూడ వెంటనే యిటువంటి కమిటీల నేర్పరుప గలవని నమ్ముచున్నాము. ఈస్థానికములగు కమిటీలయొక్క ప్రతినిధులతో గూడిన కేంద్రసంఘ మొకటిత్వరలో ఏర్పడవలసియున్నది.

అటువంటి కేంద్రసంఘ మేర్పడినప్పుడు అది ఈక్రింద చెప్పబోవు సూచనలనుగూర్చి విచారింపవచ్చును.

౧. సామాన్యముగా కర్ణాటక చరిత్రమును, విశేషించి విజయనగరచరిత్రమును ప్రజలకుపయోగకరమైనదాని నొకదానిని ప్రచురించుట అంతేగాక మరియు విజయనగర సామ్రాజ్యకాలమందు కళలు, సాహిత్యము, సాంఘిక పరిస్థితులు, రాజకీయాభిప్రాయములు, సైన్యశక్తి మొదలగు వివిధవిషయములనుగూర్చిన చరిత్రములుకూడ ప్రచురింప వలెను.

౨. ఈఉత్సవమును జాతీయమైన దానిగ చేయుటకై వివిధచర్యలకు సంబంధించిన మహాసభల నన్నిటిని విజయనగరములో సమావేశము కావలసినదిగ ఆహ్వానింపవలెను. ఈసమయమునకే ప్రపంచమతమహాసమావేశమునుగూడ అచట చేయవలసినదిగ జగద్గురు శ్రీశంకరాచార్యుల (కర్తకోటి) వారిని ప్రార్థించి యున్నారు.

౩. ప్రదర్శనలను జరుపుట మొదలగునవి.

౪. కావలసిన పనులకు తగిన ద్రవ్యమును ప్రోగుచేయుట.

ముందు విపత్తు

ఇప్పుడు లా కాలేజిలో (వకాలత్) చదువుచున్న అస్సాం హరిజన గ్రాజుయేటు ఒకడు ఢిల్లీ అస్పృశ్యసేవా సంఘముయొక్క జనరల్ సెక్రెటరీకి క్రిందివిధముగ వ్రాసినాడు.

"అస్సాం ప్రాంతమందు మాతెగవారు ౧౧౫౦౦౦ మందిగలరు. అందులో యిప్పటికినేను కలిసి ౭ మంది గ్రాజుయేట్లు మాత్రమే తయారైనారు. ఈ గ్రాజుయేట్లలో ముగ్గురుమాత్రమే నౌకరి చేయుచున్నారు. ఇదిమాకు తెలిసినప్పుడు ధారుణముగా నుండక మానదు. ఉద్యోగము లేని గ్రాజుయేట్లు ఈతెగయందు విద్యాభివృద్ధికి ఆటంకములగుచున్నారు. ఈ రాష్ట్రముయొక్క సివిలుసర్వీసు ఉద్యోగమునందుగాని ... సర్వీసు ఉద్యోగమునందుగాని ఒకదానిని మాతెగలో ఒకరికి దయచేయవలసినదని మేము ఇదివరలో ప్రభుత్వమువారికి అనేక సంవత్సరములనుండి ఎన్నియోమార్లు చెప్పిచెప్పి పోరాడితిమి. అయినను ఫలము లేదాయెను. సవర్ణ హిందువులు మాకాలోచనను అనుగ్రహింపరిచో మాగతియింకను అనేక సంవత్సరములవరకు నిట్లేయుండగలదు. మేము డబ్బులో దరిద్రులము. మాకు సంఘమందు పలుకుబడిలేదు. చదువులోనూ అంతకంటె దరిద్రులము. కాబట్టి ఈమూడు విషయములలోను పూర్వముకంటె మంచిదశకు వచ్చుటకు మాకు ప్రభుత్వమువారును పదిమంది జనులును కూడ ప్రోత్సాహము నియవలెను. కాబట్టి మా తెగలోని నిరుద్యోగులగు గ్రాజుయేటులకు ఉద్యోగమును చూపవలసినదని నేను చేతులుజోడించి మిమ్ము ప్రార్థించుచున్నాను......"

ఈజాబులో హృదయవిదారకమైన ఆర్తిదీన స్వరము మాటనటుంచి గమనింపదగిన విశేషము మతియొకటి గలదు. ఆజాబుముందు తప్పక రానున్న పరిణామము మన దృష్టిపథమునకు దెచ్చుచున్నదని మాఅభిప్రాయము. అస్సాములో అన్ని కాలేజీలలో కలిసి ౫౦ మంది తక్కువ తెగవారు చదువుకొనుచున్నారని మాకు తెలిసినది. వారిలో పైజాబువ్రాసినవారొకరు. ఇప్పటి ఉద్యమము ఆ తెగవారికి తప్పక ప్రోత్సాహము నీయగలదు. కాబట్టి అట్టి విద్యార్థులు వృద్ధియగు కాలముకూడ సమీపమున నున్నది. ఈహరిజన విద్యార్థులందరును సవర్ణహిందువులు అభ్యసించునట్టి చదువునే అభ్యసించుచు సర్కారు కొలువునే తమవిద్యకు పరమార్థముగ నెంచుచు దానికే ప్రయత్నించుచుండుటకు ప్రోత్సాహ మిచ్చుటవలన వారికి అధికమైన ఆశాభంగమును హృదయావేదనయు ఫలితములగునని మాకుభయము. అట్టిదశ వచ్చినప్పుడు మంచాల చెలువుకలుగ వచ్చును. కాబట్టి హరిజనక్షేమమును కోరువారందరు ముందుగా జాగ్రత వహించి హరిజనులకు ఎక్కువ ఫలవంతమును, తక్కువ దీనమును అగువిధమున విద్యాభివృద్ధి చేయుటకు యత్నించుట మంచిది.

సరస్వతీ పూజ

బాలికల ఉన్నత పాఠశాల

బుధవారము నాడు ౧౯-౧౦-౩౮ బాలికల ఉన్నత పాఠశాలయందు దసరా సందర్భమున సరస్వతీపూజ జరిగినది. ఎకాద, రాఘవమ్మ, మణియు ముగ్గురు బాలికల ప్రార్థనచే నాటి కార్యక్రమము ఆరంభింపబడెను. [illegible] రాఘవమ్మగారిచే బలపరుపబడగా శ్రీమతి సీతా కుమారిగారు [illegible] అధ్యక్షపీఠ మలంకరించిరి. తరువాత శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు పాఠశాల చరిత్రను [illegible] [illegible] విద్యార్థినులతో విద్యాదానము [illegible] ప్రార్థించిరి. శ్రీమతి రాఘవమ్మగారు [illegible] [illegible] విపులముగ వివరించిరి. శ్రీమాన్ రామానుజాచార్యులవారు శక్తి పూజ [illegible] శ్రీమతి [illegible] [illegible] ఆనందపరచిరి. శ్రీమతి [illegible] అధ్యక్షురాలు [illegible] [illegible] వందనము [illegible]. పనుపు కుంకుమ [illegible] తరువాత మంగళము పాడబడెను. అంతటితో నాటి కార్యక్రమము ముగిసెను.

గ్రంథ పరిచయము

నారదోపన్యాసములు

గ్రంథకర్త శ్రీ [illegible] [illegible]. ప్రతులీ పుస్తకముతో తెల్పినట్లు! [illegible] [illegible]. వెల రూ ౧-౮-౦ లు.

ఇందు ౫౨ అధ్యాయములు గలవు. ఒక్కొక్కటియు గ్రంథకర్తగారు [illegible] [illegible] తెలుగు పత్రికలో ప్రకటింపబడినవి. ఇప్పుడు గ్రంథ రూపమున సంకలితము [illegible].

ఈ గ్రంథము తత్త్వశాస్త్రములోని సిద్ధాంతములను గ్రంథకర్తగారి [illegible] [illegible] వివరించుచున్నది. గ్రంథమునందలి [illegible] [illegible] [illegible] [illegible] చెప్పినవి. [illegible] [illegible] [illegible] వివరింపబడినవి.

గ్రంథముయొక్క [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంబంధము [illegible].

ఒక్కొక్క విషయమును గూర్చి గ్రంథకర్తగారు తెల్పిన అభిప్రాయములతో కొందరు ఏకీభవింపకపోవచ్చును. [illegible] గ్రంథకర్తగారు [illegible] [illegible] అంగీకరింపరు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శాస్త్రములను [illegible] [illegible] తృప్తి పడుచున్నారు.

[illegible] విద్య [illegible]. ఈ విషయము [illegible] ఇప్పటికిని వివాదాస్పదము [illegible]. ఆయినను [illegible] వివాదాస్పదములలో [illegible] వారి అభిప్రాయము [illegible] వాదములను [illegible] కారణములను [illegible] ఈ గ్రంథము [illegible].

గ్రంథకర్తగారు అభిప్రాయములను [illegible] [illegible] ఒక విశేషము [illegible]. వారు [illegible] [illegible]. వారు సంస్కరణము [illegible] [illegible] [illegible] [illegible] అంగీకరింపరు. అందు [illegible] [illegible] దోషము [illegible] మాత్రము [illegible] [illegible] నున్నారు.

ఆంధ్రుల ఉన్నత పాఠశాల

ఆంధ్ర బాలుర ఉన్నత పాఠశాల సహాయార్థము శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డి (మునిసిపల్ కౌన్సిలరు) గారు ఆశీర్వాదముతో [illegible] [illegible] [illegible] చేసి పంపించుచున్నారు. విద్యాభిమానులును, దేశాభిమానులును [illegible] [illegible] వారలకు కృతజ్ఞతా వందనములతో అందుకొనుచున్నాము:—

శ్రీయుత కోమటి మల్లారెడ్డిగారు	రు. ౫
" [illegible] రెడ్డిగారు	౫
" [illegible] [illegible]	౪
" గణపురము [illegible] రెడ్డిగారు	౧
" గణపురము [illegible] రెడ్డిగారు	౧
" [illegible] (రామాంతపురం) గారు	౧
" [illegible] [illegible] గారు	౧
" గణపురం [illegible] రెడ్డిగారు	౧

మొత్తము రు. ౧౫

సురవరం ప్రతాపరెడ్డి, బి. ఏ. బి. ఎల్.

[illegible] [illegible] రావు

ఆం. కేం. ఉం. కార్యదర్శులు.

జాబులు

౧౨ లంచలంచలు వాస్తవమే.

'విలేఖరి' వ్రాతలు అసత్యమనుటకు ఆధారము లేదు

నారాయణపేట గ్రామాధికారుల పోట్లాటవిషయమై ,,విలేఖరి'' వ్రాసినవ్రాతలు అసత్యములని ౧౨ లంచలంచలు ప్రత్యుత్తరముగ ... సంచికలో నారాయణపేట గ్రామాధికారులకు చెందినవారెడ్డిగారు వ్రాసినారు.....విలేఖరివ్రాతలు అసత్యములుగావు.

మాలీ నాజిమ్‌గారు యంతటను గ్రామాధికారులు ప్రతి సంవత్సరము ఎన్నియో పన్నులను క్రింది ప్రభుత్వాధికారులకు చెల్లించుట ఆచారమైయున్నది అట్టిపన్నులను రైతుల నుండి లాగి చెల్లించుచున్నారు. కనుక గ్రామాధికారులకు ౧౨ అక్రమములు కులాచార......ముగా మారినది.

౧౨ అక్రమములను వదలిన గ్రామాధికారి లేడని స్పష్టముగా చెప్పగలను. వీటిని వదలుకొనిన గ్రామాధికారము వదలుకొనవలెను, ఏలనో? ఇచ్చటను నాశ్రయించబడిన వ్యాసములు చూచినవారికి తెలిసియేయుండును. ౧౨నుండి ఏదో యొకటి వదలిన వదలియుండవచ్చునుగాని, మొదటిభరించుట లేదని వ్రాసినవ్రాతలను ,,కనపడవచ్చిన కిటికీకొరకుటలేదా'' అనునంతటివారికే నమ్మకమునగాని పల్లెటూళ్లు తెలిసినవారు, కారు.

మొకర్దం గారు విలేఖరి వ్రాసినటుల అధికారులు విచారణచేసిన నిజము బయటపడగలదని సెలవిచ్చుటయందు వాక్యర్థము లేదు. 'ఏలయన తాలూక్దారు వరకు ,,అంచు'' వచ్చినను యింకా క్రిందకి రాగలను, క్రిందివాళ్లంతా మనవారేగదా? పొలుగుపడిమొదవ్విన తాంబదివత్సరముల అనుమున్నవని సుంకు పిరిపరముకాని అంతేని, సత్యముసత్యమగును, అసత్యము సత్యమగునని కాదు.

రైతులు ౧౨ లంచలంచల విషయమై కేంద్రప్రభుత్వము వకు తెలుసుకొని మహాను గ్రహాసము తేయునటులను, యింతవరకు విచారించినట్లులను తెలియుచున్నది. ప్రభుత్వమువారు విచారణ ఇంతకాలము చేయుచుండుటయే మొకద్దంగారు ... విద్యావిహీనులను రైతుల మరల కసపరముకాని యుండదవచ్చును గ్రామాధికారుల క్రింది ప్రభుత్వము తలలో గ్రహవారగుటచే శాశ్వతముగా జరుగుట క్రొత్తగాను, అరుదుగా రహస్యము కాదు.

విద్యావిహీనులగు రైతులపై జరుగుచున్న అక్రమములకై చింతించుచుండి ఎవరోఒకరు ఫలాన ప్రభుత్వాధికారి మందివాడు న్యాయమున్ను పత్యేప్రియుడు, మీరాయనతో మొరపెట్టుకొనిన కష్టము తొలగునను' అని తెలుపబెట్టినప్పటికిని, మరేమో, కొంతసేపుపెట్టి కేంద్ర ప్రభుత్వముకకు విన్నవించుకొనినవారు క్రిందివారికి వ్రాయుటతో సరిపడలవకలిగిన నష్టమును సవరింపజాలు విచారణచేయుట యగుచున్నది. కనుక కేంద్రప్రభుత్వమువారు ఈలాంటి మొదలు రావలెను తోనే స్వయముగా పల్లెటూళ్లకు పోవు పక్షపాతముపవలి నిజము తెలిసికొని కఠినముగా పంపేసిన లాభముండును, కాని క్రిందవారికి వ్రాయుటలో ప్రయోజనములేదు.

* * * * *

మొకద్దంగారి వ్రాతల నగసోదరులు పత్రికాధిపతులు నమ్మసునుకొని. కాబట్టి ,,విలేఖరి'' వ్రాతలు నేనసత్యములుగా మార్చిన మాదమన్ను కొన్ని కొన్ని దినములలో నే గ్రామాధికారుల క్రింది ప్రభుత్వాధికారుల అక్రమముల సంపూర్ణ ప్రకటించబడు సహోదరులకు. కేంద్రప్రభుత్వమునకు కానవచ్చునని నానమ్మకము.

ఇట్లు,
నారాయణరెడ్డి, ఎమ్మాజిపురము

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులను (గనేరియా)వ్యాధికిని

క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టరు)

ఈ దివ్యౌషధముఇంగ్లీషు మందులను దేశీయములగు ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలన వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగాకలిగినను ఎరకము ఠగసంకిలమైనను మరెట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పకమాన్పును. మూత్రమును గ్లానికీగా వెడలును, మూత్రముపోవునప్పుడు కలుగుమంట అగ్నిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. ఠగవ్యాధి(గనోరోకసు) వలన మూత్రము బొట్లుగాపడుట మేహరోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టువుండు పొరయొక్క వాపు, మూత్రనాళముయొక్క వాపు, లేక మూత్రసంచియొక్క వాపు, నరములజబ్బు మున్నగువ్యాధులు అన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును. వీర్యము (సెమను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. ౫౦ మాత్రలుగల సీసా ఖరీదు రు. ౩-౦-౦ వి. పి. చార్జి ప్రత్యేకము.

అడ్రెసు:—డాక్టరు డి. యన్. జన్నాని గిర్గాం ల్యాబరేటరీ బొంబాయి ౪.
హైదరాబాదు ఏజంట్లు:—సి. బాలగోవిందదాస్ అండ్ సన్స్ రెసిడెన్సి, హైదరాబాదు(దక్కను
సికింద్రాబాదు ఏజంట్లు:—సి. జె. పరేఖ్ అండ్ కో స్టేషనురోడ్డు, సికింద్రాబాదు-

భీమాచేయుట ప్రతిమానవునికిని అత్యావసరము.

ది జనరల్ అస్యూరెన్స్ సొసైటీ, లిమిటెడ్, అజ్మీర్.

దేశీయుల పెట్టుబడితో నిర్వహించబడు శుద్ధ దేశీయ సంస్థ

ఇంతవరకుండు క్రొత్తమొత్తము రూ, ౨౫,౧౫,౦౦౦౦౦		ఇన్వెస్టుడు ఫండులు:—	రూ ౪౧,౦౦ ౦౦౦
రోజనాంక —	రూ ౧౩,౦౦ ౦౦౦	చెల్లించబడిన క్లెయిముల మొత్తం,,	౨౩,౦౦౦౦౦
ప్రకాక వ్యయము —	,, ౨౭.౫%	సంవత్సరపుబోనస్ వెయ్యికి	౨౨.౫

ప్రతిజిల్లాలో ఏజంట్లు గావలెను

వివరములు యీక్రింది చిరునామాలకు వ్రాయుడు:—

ఎ. ఆర్. సర్దేశాయి చీఫ్ యేజంట్ ఎస్.టి.కృష్ణారావు, యేజన్సీల ఆర్గనైజర్
గిర్గాంరోడ్డు, బొంబాయి నెం. ౪ (లేక) ౧౫౨౪, రెసిడెన్సిబజారు. హైదరాబాదు (దక్కను)

గ్రామవార్తలు

యాదగిరి దేవాలయ నిర్వహణ

ప్రస్తుతని ర్వాకుని తీసివేయుటకై యత్నము

శ్రీమత్పరమ హంసపరివ్రాజకాచార్యాది బిరుదాంకితులగు శ్రీసుబ్రహ్మణ్య భారతీస్వాములవారు ౨౪-౯-౩౩ నాడు వ్రాసినయొక లేఖయందలి క్రింది విషయములు ఎత్తి వ్రాయబడుచున్నవి.—

నేను బ్రాహ్మణ యత్యాశ్రమ వాసిని. సత్రశాలకు చేర శ్రీస్వామి ఆవుటకంటె యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దేవతాసన్నిధిని దర్శించుకొను సంకల్పముతో ఆనాటిరాత్రి ౭ ఘంటలవ్రాంతికి దేవాలయముం వద్దకుపోయి స్వామిదర్శించి ఆనాటి ఉత్సవములు ఆయినపిమ్మట యాత్రికులు అధికముగా వుండుటవలన పండుకొనుటకు స్థలందిక్కకపోవుటచే హనుమంతరావు దొరవారి బంగ్లాకడ్డి అరుగుపైయుండ పండుకొనుటకు వెళ్లితిని. ఇక్కడను పండుకొనుటకు వీలు లేదని వారిపనివారలు నన్ను నెట్టివేసినారు. కొండపైనను సౌఖ్యములేక నాపన్నావాస్యాలజరిగినది. ఈసంగతులు యాత్రికులు దేవాలయాల హనుమంతరావు గారిపలనుండి పూర్తి సంభాషణ యావత్తు వినుచునే యున్నాను. నన్ను మాత్రం ఆరాత్రి అస్థలంలో పండుకోనివ్వలేదు. మరుసటిదినం ఉదయంనకూడా నన్ను వారుచూచి లక్ష్యపెట్టను సౌఖ్యములేదు. అయినప్పటికిని మండలించలేను. హిందూదేవాలయం ఆయినప్పుడు హిందూమతస్థులకు ప్రత్యేకముగా యిచ్చిన పదవులను నే హనుమంతరావు గారు తెలంగాణవారు నిర్మించినవారు దేవాలయముకానేరదు. స్వామివారి సాలీనాచేయు దూపాయులు భక్తులవల్ల వసూలుచేయు ద్రవ్యం అనేకవిధముల ఉపయోగము చేయబడుచున్నది......హనుమంతరావును యీదేవస్థానంతో యెట్టిసంబంధముగాని సాక్ష్యముగాని లేదు.........దేవునికి శిరవసగలేదు. నగను. లేదు అలంకారములులేవు. పూజారికలవు అందుచేతనే స్వామివారి దర్శనంబదులు. సంగతులు మాపత్రికకు తెలియుచున్నవి. ఈసంగతులు యావత్తు వ్రాయబడిన సబ్‌గ్రాంటు ఆఫీసులు తాలూకాదారువారివద్ద పిటీషను దాఖలు చేసియున్నాను. సర్కారువారు నిగరాని చేయించవలెను గాని లేకపోయిన సమస్తము పరాధీనము కాగలదని విన్నవించుకొనుచున్నాను. చిత్తగించవలయునని దరఖాస్తు యిచ్చియున్నాను. విచారణలో యున్నది. అక్కడ తాలూకాదారు దేవాలయం తనిఖీ చేయుటకు వెళ్లగా హనుమంతరావు పెత్తనం విడిచిపెట్టవలెనని చెప్పి తెలియజేసెను. మరియొకసారివచ్చి తనిఖీ చేయగలనని తాలూకాదారు చెప్పియున్నారు.

హనుమంతరావుగారికి దేవస్థానం ధర్మాధికారిగా వుండవలెనని ప్రజలు తెలియజేసిరి. అట్లుచేయుట వారికి ధర్మమైనపనికాదు యావత్తు సంగతులు యథార్థమైయున్నవి. విచారించినప్పటికి విచారించవచ్చును. ఈసంగతులు యావత్తు తాలూకాదారువద్ద మరల ప్రతిపాదించనకొన్నిగా యున్నాను. నేను ధర్మకొరకు పోరాడుచుంటినిగాని స్వలాభముకొరకుకాదు. పల్లెలోని మానవుడు ఎచ్చట ప్రజాభిప్రాయము గమనించుచుండినచో మతస్వాతంత్ర్యము కలుగునని యెంచి............నేను యీసంగతి నిజాంగారి నోటీసుకు తేవచ్చు పర్యంతరం కొట్లాడుచునేయుందుమగలను. 'ఇట్టి యుద్యోగస్థులనే దేవాలయముల కోరలు ప్రవర్తించుచున్న లెక్కలేనందున యీ ఉపాయములు పన్ని పెంచుకొనుచున్నారు ౧౦-౧౫౦ పన్ను చేసి పెట్టితే నన్ను గట్టిగా యెక్కువవచ్చును తక్కువగాదని మాత్రం నన్ను భర్త్సించి గొప్పగా మింగి యావత్తు వచ్చును. అందుచేత అన్యాయముగా యాత్రికులవద్ద పన్నులు వసూలు చేయుచున్నప్పటికి దేవునకు నష్టమయినదాని యాత్రికులకు ద్రవ్యం యావత్తు దొరవారికే హరిహర ప్రవర్తన యావత్తు పనిచేసి వివరించివుంటిని గనుక సర్కారువారు తెలియజేయగోరుచుంటిని.

గ్రంథాలయముపట్ల ప్రజల ఉపేక్ష

జగత్యాల తాలూకా విశేషములు

(ఒక విలేఖరి)

ఖుషహాల్ గ్రామము సుమారు ౧౫౦ గ్రామములకు తాలూకాకేంద్రమై యున్నది. గృహసంఖ్య సుమారు ౨౦౦౦ లకు మించియున్నది. గ్రామనివాసులు వివిధ హిందూజాతులవారే గాక, మహమ్మదీయులుకూడ చాలామంది గలరు. వివిధములగు వర్తకవ్యాపారములును జరుగుచుండును. హిందూ ముసల్మానులు పరస్పర స్నేహభావమున మెలగుచుందురు.

అధికారులు

ఇచ్చట డివిజన్ ఆఫీసరు మొదలుకొని తహశీలు,ఆబ్కారి ముస్తఫ, కొత్వాలి మున్సిఫు,ఆపాషిమదద్గారు, సివిల్ హాస్పటాలు,అమీన్ జంగ్లాతు, అబ్కారి సబ్ఇన్స్పెక్టరు మొదలైనవారు గలరు.

పాఠశాల

ఇచ్చట పాఠశాలయందు మెట్రిక్యులేషను బోధించబడును. బాలురసంఖ్య ౨౦౦లకు పైగా నుండును. గ్రామమందు గృహపాఠశాలలు సుమారు ౭ గలవు.

గ్రంథాలయము

ఈ గ్రంథాలయము సుప్రసిద్ధులగు శ్రీయుత ధర్మజ పలిరావు దేశ్ముఖు మక్తెదారు చలగల్ గారి ప్రాపకత్వమున నడుపబడుచున్నది. వీరిపక్షమునుండి ఆంధ్ర దినపత్రికయును, భారతి గృహలక్ష్మి మాసపత్రికలును, రయ్యతు సుభేదక్కన్ ఉర్దూపత్రికలను రప్పించబడుచున్నవి. ఏకారణము చేతనోగాని గ్రంథాలయమునకు గోలకొండపత్రిక తెప్పించబడుటలేదు. ఇప్పటినుండి అదికూడా తెప్పించుటకై తెల్పియున్నారని తెలియుచున్నది గ్రంథాలయమునందుగల గ్రంథములన్నియు. వీరే తెప్పించి యిచ్చియున్నారు. కాని ఇంతటి గొప్పగ్రామమునందుగల గ్రంథాలయమునందు వేలకొలది గ్రంథము లుండవలసినమాట. ఈ గ్రంథాలయమునుండి వేలకొలది ప్రజలు విజ్ఞానలాభము బడయవలసినమాట. వీరి యుత్సాహము ననుసరించి గ్రామప్రజలు, వర్తకులు, వైశ్యులు మొదలగువారు అనుసరించకపోవుట అలవిచారకరము. నవశింపగల ప్రముఖులున్నను దానిమూలమున విజ్ఞానలాభము పొందు ప్రయత్నము ప్రజలయందులేదు. గ్రంథాలయ పక్షమున సుమారు ౧౦౦ల పైగా చందాలు వసూలు చేసియుంచిన ద్రవ్యము సిద్ధముగనున్నదని తెలియుచున్నది. దీనిచే వివిధ గ్రంథములు తెప్పించుటకై శ్రీ జగపతిరావుగారు ప్రయత్నించుచున్నారు. గ్రామ ప్రజలందరు వృధాకాలహరణముచేయక వీరియుత్సాహము ననుసరించి ఇకనైన లాభముబడయుదురు గాక

డివిజన్ ఆఫీసరుగారు

మౌల్వీ సయ్యద్ సలాఉద్దీన్ ఖాన్ సాహెబ్ గారు యిప్పటి దివ్యంతాలూకుదారు వీరిచ్చట ప్రవేశించి ౨ సంవత్సరములు దాటినవి వీరిఅధికారముక్రింద జరుగవలసిన వివిధ కార్యక్రమములు ఆటంకరహితముగా జరుపబడుచున్నవి వీరు తమధర్మమును అలబాకచక్యముతో నెరవేర్చువారు జిల్లా రథులపై వీరికి అపారప్రేమ గలదు వీరి సముఖమునకు రాబడు మొకద్దమాలు ఏవిధమగు ఆటంకములు జరుగకుండా ఎప్పటికప్పుడు తీర్మానింపబడుచుండును గ్రామాధికారులందరు వీరియందు భయభక్తులు గనపరచుచుందురు వీరి న్యాయపరిపాలన క్రిందియుద్యోగులయందేమి, గ్రామాధికారులయందేమి, కృషీవలులకు, గర్భనిర్భయమై ఉత్తములకు అనుకూలప్రదమై వర్తించుచుండును వీరికి దేశభాషల యభివృద్ధియందభిమానము గలదు రైతులు విద్యాజ్ఞానము బడయవలయునని వీరు తలంచుచుందురు. అభివృద్ధికై వీరు చూపుచున్న సదుద్దేశ్యములకు భగవంతుడు వృద్ధినొసంగుగాక

విషాదవార్త

ఈ ఖుషహాలు సమీపమునన్న భీమవరం గ్రామ మక్తేదారులను దేశముఖులు సుప్రసిద్ధ కీర్తినిగాంచిన శ్రీయుత ధర్మ పోకాల రాఘవరావుగారిచేతనే ప్రసిద్ధిపొందుచుండిరు వీరి సంతానములో పోగా మిగిలియున్న ఒక్కడే పుత్రుడు ౨౦ దినములక్రిందట, జ్వరపీడితుడై అకస్మాత్తుగ మరణించివాడు వేలకొలది రూపాయలు డాక్టరుల వైద్యులకు పొందిరి ఇంతవలన గలిగిన పుత్రసుఖము వీరికింతియనరానిదై వీరిజీవితమును సుఖజలలో ముంచివైచినది చుట్టుపట్టు నేండి గ్రామములయందుగల పలుకుబడిగలవారు, శ్రీమంతులును, ఉదారులును, న్యాయశీలురునగు వీరికి కాలవైపరీత్యముచే భగవానుడు తీరని పుత్రశోకము కల్పించియుండుటచే యిచటి ప్రాంతములో ప్రతివారికిని దుఃఖకరమేయైనది వీరి యాప్త బంధువులేకాక అన్నివర్ణములవారును, ప్రభుత్వోద్యోగులును, అధికారులును, వీరిసుఖమున పాల్గొని వీరితో దాల్చిరి. మృతుని పవిత్రాత్మకును, అతని మాతా పితృలకు గలిగిన హృదయ భారమునకును, ఈశుడు సర్వవిధముల శాంత ప్రసాదించుగాక.

ప్రణీతనది పొంగుటచేనష్టము

(స్వకీయవిలేఖరి)

ఆసిఫాబాద; ౧౯-౧౨-౪౨ ఫ:—

అతివృష్టి.

నేటికి ౪,౫ దినములాయెను. భగవత్కృపవలన వర్షములు బడుటలేదు. కాని దీనికిమొదలు ౧౫ దినములు రాత్రింబవలు గొప్పవర్షములు కురిసినవి. అందువలన గొప్పగొప్ప నష్టములు సంభవించినవి. ౧ కాజిపేట-బలారషా రైలుమధ్యనున్న రాజాబాహాదూర్ గడ్డస్టేషన్ సమీపంబునగల ప్రణీతనది నదుంగ పారుచుండెను అందువలన రైలుబండి రాకపోకలు ఆగిపోయినవి ఇంకకొన్నిదినములు ఆట్లేయుండునని తెలియుచున్నది సిర్పణీత ప్రైవుగంగ లో బలారషావి ౩౦ యిండ్లు ౧౦-౧౫ గురు మనుష్యులు కొన్నిఎద్దులుకొంతకొట్టు సామాను మొదలగునవి కొట్టుకపోయినవట రాజూరావి ౫౦ యిండ్లు, కొంతసామాను పోయినవట దానివెన్క గ్రామాలసామాను పోయినదని తెలియుచున్నది ఇట్టిఅతివృష్టివలన బాగుగా చేయబడి విత్తనము జల్లుటకు సిద్ధముచేయబడిన భూములన్ని మరల దున్నవలసి వచ్చినవి. రబ్బివిత్తనములు నింక చల్లుటలేదుగాని ఇక చల్లగలరు.

సూబెదారుసా॥గారి దౌరా

నేటికి ఎనిమిదిరోజులు మొదలు అలిజనాబు సూబెదార్ సా॥ వరంగల్ గారు ఆసిఫాబాదకు దౌరావచ్చి తనిఖీలుచేసుకొని వెళ్లినారు.

కానపరు మొహతెమీమాంసా॥ తాలీమాత్

నేటికి ౪ దినములు మొదలు అలిజనాబు సదరుమొహ తెమీమాసా॥ తాలీమాత్ సూబా వరంగల్ గారు ఆసిఫాబాదకువచ్చి మొజాయినా చేసుకొని వెళ్లిరి.

ఆబుకారి మామలాలన్నిద (సార,కల్లు)

బహుకాలమ్నుండి అబుకారి మామలాలు పొపను చేల్కానియుండి నిద్రలేక అలసట జెందినవి. రకమాత్రము మంచిగ గాఢనిద్ర పోగలకేమోయని పోమన్నవి.

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ ఆశ్వయుజ శు॥ ౧౮

సోమవారము

ఆనీబిసెంటుగారు

అత్యంత వార్ధక్యదశయందు డాక్టరు అనీ బిసెంటుగారు మరణించిన వార్త భారతీయుల కందఱకును విషాదము కలిగింపక మానదు. భారతదేశమందే కాక సర్వనాగరిక ప్రపంచ భాగములందును నీమెనెఱుగని విద్యావంతు లుండరు. ఈమెజీవితము చాలగంభీరమైనది. అనేక మార్పులతో నిండినట్టిది. ఇట్టిమార్పులుగలవ్యక్తి బహుశః యింకొకరో గానరాదు. ఈమెది మొదలు క్రైస్తవమతము. తర్వాత నాస్తికురాలై బ్రాడ్లాతో కలసి పనిచేసెను. ఈమెనాస్తికతయే తనభర్తతోడి వియోగమునకు కారణము. తర్వాత బ్రహ్మజ్ఞాన సమాజమందు (థియోసఫీ) లో చేరి బ్లావట్స్కీ శిష్యురాలయ్యెను. ఆమె యనంతరమీమెయే యీసమాజమున కధ్యక్షురాలై నేటివరకును నాపదవియందే యుండెను. హిందూస్థానమునకు మొదటవచ్చినప్పుడు హిందూమతముపై యభిమానము వహించెను. ఆయభిమానము చనిపోవువరకును నుండినది. థియాసఫీలో సర్వమతముల సారాంశమున్నదని చెప్పినను నీమెమాత్రము ముప్పాతికభాగము హిందూధర్మభాగములతో నుండెనిది. సంస్కృత మంత్రోయింతో నభ్యసించెను. భగవద్గీతను భగవాన్ దాసు మున్నగువారి సహాయముతో నింగ్లీషులో తర్జుమాచేసెను. టీకకట్టెను. హిందూకర్మసిద్ధాంతమును నొప్పుకొనెను. వేఱుగూడ బీసెంటమ్మ అనుటకంటె వసంతమ్మ అని పిలిపించుకొనుట కిచ్చగించెను. తాను చనిపోయిన తర్వాత తన శరీరమును దహనము చేయుగోరెను. అమెయస్థులు గంగలో కలపబడనున్నవి. ఇట్టివ్యక్తియొక్క మృత్యువువలన హిందువుల కపారనష్టము కలిగిన దనుటలో సందేహములేదు.

ఈమెపుట్టినది ఇంగ్లాండు దేశము. పెరిగినది ఇంగ్లాండు దేశము. అభిమానించినది హిందూస్థానము. నుకల పుట్టుగోరినది హిందూమతములో క్షత్రియవంశమందు. ఈమె ఈదేశమునకు వచ్చినకాలములో ముఖ్యముగా హిందువులలో నాత్మవిశ్వాసము లేకుండెను. పదిక్కు చూచినను మతపరివర్తనమే. ఏమూలచూచినను హిందువులయవమానమే. ఏసభలో చూచినను హిందూమతఖండనమే. అట్టితరి యుపగసరస్వతీదేవిరీతి యామె యీ "బ్రహ్మఘామి" (ఇప్పుడు సరికెతుల్యము) లో నమునిగి హిందూమతమునకు పునర్జీవమును కల్పించెను. వాదించెను. ఘోషించెను. దిక్కుదిక్కుల మారుమ్రోగించె. హిందువులకు ధైర్యమువచ్చెను. ఈమెను సరస్వతినిగా రహస్య సంఘము (Esoteric section) లో పూజించిరి కాని యీమెబోధలు మితిమీరిపోయెను. హిమాలయములో చచ్చిన మహాత్ములు సంచరించుచున్నారనియు వారు సందేశములు పంపుదురనియు నడిగిన ప్రశ్నకు చిట్టీలువ్రాసి జవాబును అడ్యారులోని యొకవిచిత్రగుహ గదిలో పడవేయుదురని లోకులను నమ్మించెను. కాని దానికిటుకు వెల్లడియైనతడవ అగడియు తెల్లవారుపరకు మాయమయ్యెను. జిడ్డుకృష్ణమూర్తి యను నబ్బాయిని ఆల్ఫ్యనీగాచేసి గొప్పతత్వగ్రంథము వ్రాసెను. లేడ్‌బీటరు అనునాత డామె ముఖ్యశిష్యుడు. ఇతడు కృష్ణమూర్తిని పరిశుద్ధునిగా జేయుటకొక విచిత్రపద్ధతిని కనిపెట్టెను. ఆవివరములు డాక్టరు నాయరుగారు వ్రాసిన ఎవల్యూషన్ అఫ్ బిసెంటు అను నాంగ్లగ్రంథమును జూచిన తెలియును. ఇట్టికొన్ని యత్యాచారములచే నామె తేజస్సు కొంత తగ్గెను.

అయినను ఆమె సామాన్యకాదు. మహామేధశ్శక్తియుక్తురాలు. అనేకమారులు కోర్టులలో తనకేసుల దానే వాదించికొన్నది. అనేక సభలలో విజయధ్వజమెత్తినది. ఆమె మొదలు బెనారసులో సెంట్రల్ హిందూ కాలేజిని స్థాపించెను. అక్కడివారికిని నీమెకును కొన్ని విషయములందు అభిప్రాయభేదము కలిగెను. వెంటనే మద్రాసు చేరుకొనెను. అడ్యారును దివ్యనందనవనముగా జేసెను. అనేక ముద్రితాముద్రిత గ్రంథములను లక్షలు విలువచేయువానిని జేర్చెను. న్యూయిండియా అను దినపత్రికను స్థాపించెను. ఈ పత్రిక బయలుదేరిన వెంటనే ఆమె రాజకీయ పరిజ్ఞానము, ధైర్యము, స్వాతంత్ర్యప్రీతి, పత్రికానిర్వాహణశక్తి అపారమని చాటెను. మొట్టమొదట మీమాపత్రికలో హోంరూలును గురించిన వ్యాసములు అనగా స్వాతంత్ర్యమును గురించిన చర్చలుచూచినప్పుడు మాకే భయమయ్యెను. వీరికి పెద్ద లింకను బెదరించిరి. ఈ పత్రికను చదువువాళ్ల జైళ్లలో వేస్తారుఅనిరి. కాని మాకింకను జదువవలెనని బుద్ధిపుట్టెడిది. ఈకాలములో అనగా ౧౮ పండ్లతర్వాత అవ్యాసములు చదివిన—ఈ గాంధీయుగములో—నివి చప్పగానుండునేమో. కాని ఆకాలములో నింత ధైర్యముగా వ్రాసినది ఆమె పత్రికయొక్కటే- మొత్తము హిందూస్థానములో నదొక్కటే యని ఘంటాపథముగా చెప్పగలము. ఈపత్రిక యాన్నత్యము అపారమయ్యెను. గవర్నమెంటును పక్కబల్లెమయ్యెను. అప్పుడే జర్మను యుద్ధము జరుగుచుండెను. ఈమె పాశ్చాత్యుల మర్యాదలు వారిభావములు వారి ప్రచారక పద్ధతులను బాగుగా నెరిగినట్టిది. అందుచేత ఇదేసమయమని—ఇంగ్లీషులో నిరుకులో పడినారు-ఇప్పుడే గడబిడ చేయవలెను. అను నుద్దేశముతో హోమురూలు గడబిడలు పట్టణపట్టణమందు శాఖలు లఘుపుస్తకములుప్రచారము, సభలు—ఎన్నివిధముల ఆందోళనము చేయవలెనో, అన్నియు చేసినది. భారతీయులచే పెద్దధ్వని చేయించినది. కుంభకర్ణనిద్రలోనున్న—అనగా భారత సమస్యలకు మాత్రమే—పార్లమెంటుకుకూడ చెవి వెచ్చనైనది. ఇంతకుపూర్వము చేసిన ధ్వనులన్నియు చెవిటివానిముందు శంఖము పూరించినట్లుండెనివి. ఇప్పుడు జాక్ బుల్‌గారు దులుపుకొని లేచినాడు. బిసెంటును జేలులో పెట్టినాడు. ఖబర్దారు అన్నాడు. అంతలోననే మూడునాల్గు నెలలలోనే ఆమెను వదలవలసివచ్చెను ఆమె యింకను తీవ్రప్రచారముచేసెను. కాంగ్రెసులో రెండుశాఖలుగాచీలిపట్టిదానిని అతికించెను. అతివాదులు తిలకుపార్టీ వారు మితవాదులు గోకలేపార్టీవారు. సూరత్తులో చెప్పులాలలడాయి పైనతర్వాత అతివాదులు వెడలిపోయిరి. కాంగ్రెసు మితవాదుల చేతులలో పడెను. ప్రతిసంవత్సరము 'నీబాంచ' 'నీగులాము' అను గాయత్రీగర్భిత తీర్మానములను నీమితవాద కాంగ్రెసువారు తీర్మానించి జల్సాలుచేసి వేదికలపై ఎలుగుబంట్లవలెను సింగపుకొదమవలెను పులిపిల్లలవలెను ఘూర్ణించి గర్జించి గాండ్రించి దుముకిదుముకి చప్పట్లుకొట్టి యింటికి పోవుచుండిరి. మనవసంతమ్మగారు అతివాది మితవాదిశాఖలకు రాయబారి యయ్యెను. తిలకు జైలునుండి బయటికి వచ్చియుండెను. ఎంతయో పరిశ్రమచేసి యీయుభయ శాఖలనుకలిపి లక్నోలో కాంగ్రెసుచేయించెను. అప్పుడే తిలకు ఇట్లు పలికెను.

We have found our luck in Lucknow
And united in the United Provinces

తత్ఫలితముగా మితవాదులు "శీఘ్రబుద్ధిః పలాయనం" అని బయటికిజారి కాంగ్రెసు అతివాదుల ఖజ్జాలో వచ్చెను. తర్వాత సంవత్సరములో వసంతమ్మగారే అధ్యక్షులైరి. ఇదివారి అదృష్టశాఖలో నుచ్చస్థాన మలంకరించిన సమయము. అప్పటినుండి యామెదశ తగ్గుమవచ్చెను. భారతీయ రాజకీయ గగనభాగమందు కండ్లకు మిరుమిట్లు గొలుపు నక్షత్రమొకటి బయలుదేరెను. మహాత్మాగారు బయటకువచ్చిరి. ౧౯౧౯ లో పంజాబులో ఘోరదురంతములు మొగలాయి కాలములోను కనివినని విచిత్రఘోరములు— భారతీయులను పశువులకంటె—కాదు రాళ్లకంటె—హీనముగా చేసివైచిన నైచ్యములు ప్రభుత్వము వారొనరించిరి. గాంధీగారి శరీరమంతయు నుడికెను. వెంటనే సహాయ నిరాకరణోద్యమును సాగించెను. ఇచ్చటనే వచ్చినది అభిప్రాయభేదము. బిసెంటుగారు వీరికి ప్రతిస్పర్థులైరి. గాంధీగారిని దినదినము తన న్యూయిండియా పత్రికలో హేళనము చేసెను. ఖండించెను. ఎన్నెన్నివిధముల నతని ప్రతిఘటించవలెనో అన్నివిధముల డీకొనుచువచ్చెను. పత్రికాప్రచారము తగ్గుచువచ్చెను. పులిమీద పుట్రవలె ఢిల్లీ కాంగ్రెసులో వేల్సు యువరాజును అహ్వానముచేయండి అని తీర్మానము తెచ్చెను. తీర్మానమును త్రిప్పి నేలకుకొట్టిరి. అమ్మగారికి కోపమువచ్చెను. కాంగ్రెసును దూషించెను. ఇట్లుండ బెపిన్ చంద్రపాలు మద్రాసుకువచ్చెను. అక్కడ ఢిల్లీకాంగ్రెసునుగురించిఉపన్యసించుచు: ఆమె (అనీబిసెంటు) మమ్ములను ద్రోహులనుచున్నది. వేల్సుయువరాజును అహ్వానింపలేదేయని కోపించెను. అతనిని మేమెందు కాహ్వానించవలెను. వారువచ్చిన వారికేమి బహుమతి యియ్యవలెను.

Should we present him with thousands and thousands of Detenues In Southand Bengal

మేమాయనకు దక్షిణములోను వంగదేశమునను జైళ్లనిర్బంధింపబడిన వేనవేల రాజకీయఖైదీలను కానుక గానిత్తుమా?

Should We present him with the Rowlatt bills

[రౌలటు చట్టమును కానుకగా నిత్తుమా!]

Should we present him the Impending faumine in the country.

[దేశమును బెదరించుచున్న క్షామమును కానుకగానిత్తుమా!]

అని గర్జించెను, విన్సెంటుకు పరిటిపురితో కనుబుట్టియున్నట్లుసెన్నో[illegible]. [illegible] దూషింపబడినారు. ఇది రెండవ కారణము. మొత్తముమీద స్వార్థ ఇంపీరియల్ ప్రచారము నిలిచిపోయెను. తర్వాత విన్సెంటుగారి దృక్పథము మారెను. [illegible] భారతదేశంపై దృష్టి ప్రసరించెను. తేమున్నవారు [illegible] [illegible] నమ్ముకొనుట [illegible].

ఆమె యువనాట్యసారు [illegible] [illegible]. శ్రోతృవులకు [illegible] [illegible] ముఖలన [Accent] భయమును, [illegible] [illegible] కలిగించెనది. [illegible] [illegible] [illegible] అధినయము చేయుచు. [illegible] [illegible] తము[illegible] కుదేలయి [illegible] ప్రతిమాటను [illegible] చెప్పెను. ప్రపంచములో నీమె యువనాట్యకులలో [illegible] వహించిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [Indentured labour] ను గురించి ఈ విన్సెంటు మాట్లాడినది మా [illegible] కలిగించెను. భారతస్త్రీలు [illegible] విశేషముగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] హిందూస్థానము [illegible] [illegible] [illegible] అని

[illegible] [illegible] గా [illegible] ఓపికపట్టుట [Patience] అని వారు చెప్పగా దాని [illegible] జవాబు.

"ఏమూ స్త్రీ(సాయి [illegible] [illegible] [illegible] [illegible]" అన్నది. ఇంతటి [illegible] [illegible] [illegible]! ఈమాటవల స్త్రీల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విశదముగాగలదు.

[illegible] భారతదేశముయొక్క భాగ్యలేమి [illegible] సందేహములేదు.

శ్లో. "[illegible]" [illegible] [illegible] [illegible].

సాండూరు సంస్థానములో అస్పృశ్యతా నిర్మూలనము

హరిజనులు దేవాలయములలో ప్రవేశించుటవలన సంఘమునకు మహాభయంకరమైన పరిణామము కలుగునని, హిందువుల సంఘము [illegible] అనేకులు వాదించుచున్నారు. వారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భగవంతుని [illegible] [illegible] [illegible] ఉపయోగించుచున్నారు. ఈరెండు అభిప్రాయములలో ఏ ఒకటియైనను వాస్తవముకాదని అనేక విధముల [illegible]. ఇక్కడ ఒక విషయము [illegible]. [illegible] హిందూదేశమందు [illegible] సంస్థానములలో [illegible] సాండూరునకు సంబంధించిన అస్పృశ్యతా నిర్మూలన స్థాయి [illegible] [illegible] [illegible] అను [illegible] [illegible] [illegible] [illegible] దానిని పాఠకులకు తెలియజేయుచున్నాము.

[illegible]

శ్రీ మహారాజా [illegible] సంస్థాన [illegible]

ప్రకటన

[illegible]—

[illegible]

[illegible]—

మొదటి, రెండవ తరగతులు	[illegible]	[illegible] అందు [illegible]
మూడవతరగతి	[illegible]	[illegible] అందు [illegible]
మొదటి, రెండవ మూడవ, తరగతులు	[illegible]	[illegible]

ఈ [illegible]

[illegible]:—

	[illegible]	[illegible]	[illegible]
మొదటి తరగతి	[illegible]	[illegible]	०
రెండవ తరగతి	[illegible]	[illegible]	०
మూడవ తరగతి	[illegible]	[illegible]	०

ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వారికి మాత్రమే [illegible].

ఇతర విశేషములకును, ఇతర [illegible] [illegible] [illegible] వివరములకును [illegible] [illegible], లేక [illegible] [illegible] [illegible].

[illegible] సెప్టెంబరు, [illegible] 33

[ఆజ్ఞచేత]
[illegible] మేనేజరు

సవర్ణహిందువులతో పాటు దేవుని దర్శించిరి. సంస్థానచరిత్రలో ఇట్టిది జరుగుట ఇదియే మొదటిసారి. ఆ సృటికిని మూఢవిశ్వాసమువల్ల వారిని బాధించు భయము ఎంత బలవంతముగా నుండెనో గమనింపదగినది. ఏమనగా దేవాలయములోనికి పోదలచినవారికి ఏ బాధయు రానీయకుండ చేసెదమని ప్రభుత్వమువారు ఎంత నమ్మకపెట్టినను హరిజనులు మొదట దేవాలయ ప్రవేశమునకు ఇష్టపడలేదు. సర్వము శాంతిభంగము కలగనీయకుండ జరుగునట్లు చేయుటకై ఆకోట యందుండిన కమిటీ కార్యదర్శియు ఒకసభ్యుడును హరిజనులు సుఖముగా దేవాలయప్రవేశము చేయునట్లు హామీ నిచ్చుట యేగాక వారు అట్లుచేయుటకు సవర్ణహిందువులుగాని అధికారులుగాని ఆటంకములు కల్పింతురను భయముది పనిలేదని చెప్పిరి. చాలాసేపు తమలోతాము ఆలోచించుకొన్న పిమ్మట వారు అనుమతు దేవాలయ ప్రవేశమును తీర్మానించిరి. అతీర్మానము ననుసరించి ఇద్దరుబాలంటీరులు వారిని దేవుని సముఖమునకు నడిపించుకొనిపోయిరి. సవర్ణహిందువులనియు హరిజనులనియు భేదము చూపబడలేదు.

సంస్థానమందలి సవర్ణహిందువులు సంస్కరణోద్యమముపై విరోధభావము జూపక సహానుభావముతో వర్తించినందుకు కమిటీవారు తమ మెప్పును రికార్డులో వ్రాయదలమచున్నారు. వాస్తవముగా మార్పువిషయమున వారు పూనిన వర్తనము చాలమంచిది. ఇప్పుడు దేవాలయమునకు హరిజనులు వచ్చుచున్నను నూర్లకొలది సవర్ణహిందువులు పూర్వమువలెనే పూజచేయుటకు వచ్చుచున్నారు. ఇది అందరును తెలిసికొనగోరు విషయము.

సంస్థానములో పూర్వాచార పరాయణులగు హిందువులు లేరనిగాని ఈ పూర్వాచార పరాయణులు ఇతరచోట్లవారికంటె భిన్నులనిగాని మేము ఊహించుటకు కారణములేదు. అయినను ఆసంస్థానపు ప్రభువు ఎంతోకాలమునుండి నోరులేకయున్న కొందరుప్రజలకు మంత్రశక్తి చేతనుంబోలె న్యాయము కలుగజేయుటలో గెల్చినాడు. అయినను వివాదపడినదేదియులేదు. పైజెప్పియున్నదానిలో ఆఖరుభాగమునుబట్టిఆ దేవాలయము యొక్క పవిత్రత ఎంతమాత్రము తగ్గలేదని తెలియుచున్నది, ఎట్లనగా అక్కడికి ఇంకను యాత్రికులు గుంపులు గుంపులుగ వచ్చుచునేయున్నారు. ఈవిషయమున కావలసినదంతయు హరిజనుల హక్కు న్యాయమని గుర్తించుట మాత్రమేయని నిరూపించుటకు యింతకంటె బలవత్తరమైన ప్రమాణము అనవసరము. ఇట్లు గుర్తించినతర్వాత వివాదములేదు. అట్టివిషయములలో త్రోవచూపుటకు భారత సంస్థానములకు అధికారముగలదు. వాటిలో కొన్నియైనను కాలమును బట్టిపోవుచు యితరులకుముందు మంచిత్రోవ చూపుచున్నందుకు మాకు సంతోషమగుచున్నది.

(హరిజనపత్రిక)

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు:—

(1) దివాన్‌బహాద్దుర్ ఎస్. అరవముదయ్యంగారు (చైర్‌మన్)
(2) ధర్మవీర్ వామన్నాయక్ గారు
(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు
(4) దిన్షా. డి. ఇటాలియాగారు
(5) సేట్. బలదేవదాస్‌గారు

వడ్డీరేట్ల వివరము

బంగారు నగల హామీపై	అప్పులు	నూటికి	రూ. ౬
గవర్నమెంటు పత్రముల హామీపై	"	"	౬
సరకుల హామీపై	"	"	౭

బొంబయి, కలకత్తా, మద్రాసు బెంగుళూరుహుండీలు ననుకూలమైన రేట్లనకొనబడును. ఎగుమతి దిగుమతి హుండీలు అనుకూలమైన రేట్లను వసూలు చేయబడును.

వివరములకు బ్యాంకికి వ్రాసిన తెలియగలవు.

రావుల సుబ్బారావు
ఏజంటు

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

నోటీసు

మహమ్మదాబాదు-బీదరులో అక్టోబరు తే ౩, ౪, ౫ దులలో హైదరాబాదు ఇంపీరియల్ సర్వీసు సేనల ఫస్టులాన్సర్సుదళము గొప్పకవాతు చేయును.

గుఱ్ఱముల నెక్కియు ఎక్కకయు వినోదములను చేయుదురు. సంగీతయుక్తముగ స్వారి, డేరాలను బిగించుట, మెషీను గన్నుల ప్రదర్శనము, ఇంకను యితర తమాషాలు.

... ...

౧౯౩౩ అక్టోబరు ౧ వ తేది మొదలుకొని ౧౯౩౩ అక్టోబరు ౩ వ తేదివరకు (రెంటురోజులను చేర్చి), మహమ్మదాబాదు - బీదరుకు ఈ క్రింద తెలుపబడిన స్టేషనులవద్ద తక్కువఛార్జీ టిక్కెట్లు ఈయబడును. పోవుటకు అగు ఛార్జీపైన అందులో సగము అధికముగా చెల్లించి పోను రాను కూడ సరిపోవు టిక్కెట్లు పొందవచ్చును. ౧౯౩౩ అక్టోబరు ౫ వ తేదినుండి ౭ వ తేదివరకు మహమ్మదాబాదు-బీదరులో సైనికుల కవాతు జరుగును గనుక ఈ చెప్పబడిన సౌకర్యమేర్పరుపబడినది.

టిక్కెట్లను జారీచేసిన తేదికి రెండవరోజు అర్ధరాత్రి లోపుగ బయలుదేరిన చోటికి తిరిగి వచ్చు వరకుమాసనే ఈ వాపసు రిటర్ను టిక్కెట్లు ఉపయోగించను.

ఈ టిక్కెట్లను కొనుటకు ఇచ్చిన డబ్బు వాపసు చేయబడదు. ఇవి ఉపయోగించుకాలము చెప్పినదానికంటె ఎక్కువ వేయబడదు.

సికింద్రాబాదు	వికారాబాదు
హైదరాబాదు పెద్దలైనుస్టేషను	జహీరాబాదు
బేగంపేట	భాల్కి
శంకరపల్లి	ఉద్గీరు నిజాం

సికింద్రాబాద్-దక్కన్ తేది ౨౨-౯-౩౩ — ఎచ్. ఇ. విలియమ్స్, చీఫ్‌కమర్షియల్ మేనేజర్

స్థానిక వార్తలు

హైదరాబాదు రక్షకసంఘము

మహారాజా బహదర్ గారి ఉపన్యాసము

౧౯౩౩ సెప్టెంబరు ౨౭ వ తేదీనాడు రెడ్డి విద్యాలయ భవనమందు హైదరాబాదు రిలీఫ్ అసోసియేషను వారు గావించిన బహిరంగ సభయందు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్, యామినస్ సుల్తానత్ సదర్ ఆజంగారు క్రిందివిధముగ ఉపన్యసించిరి:—

నాకత్ దొరసానిగారూ, అయ్యలారా,

నాలుగేండ్ల క్రిందట ఇదే భవనములో నాకు సాంఘికసేవను ఏర్పాటు చేయుటను గూర్చి ఉపన్యసించుటకు అధికారము లభించియుండెను. ఆ కాలమందు నేను హైదరాబాదు రిలీఫ్ అసోసియేషను వారు చేసినపనిని గూర్చి ఉపన్యసించుటయేగాక ఆ అసోసియేషను స్థాపకుల దయచే, వారు చేసిన మంచిపనిని ప్రశంసించవలసియున్నది. సాంఘికసేవను వ్యక్తముగా చేయునదియునగు సర్వశక్తివంత విలయకాలములో అనేకులు మరణింపోయియుండిరి. అట్టి ఘటనంటి సమయములో మాకు జ్ఞాపకమునకు తెచ్చుటకై నేనాసమయమున యిచ్చిన ఉపన్యాసము యొక్క ప్రతులను మాకు పంచి పెట్టబడినవి. ఇప్పుడు హైదరాబాదు రిలీఫ్ అసోసియేషను యొక్క ఏర్పాటును బట్టి తెల్పుటకును నాకు దానిని విప్పుటకు ముఖ్యమైనదియు యున్నది.

సాంఘికసేవ ఏర్పాటుచేయు విషయములో ఈ విషయమును జ్ఞాపకముంచుకొనవలసియున్నది. ఎప్పుడుగాని గలగా స్థలము ముఖ్యముగ సహాయ్యమును ప్రారంభముకాగానే చాలా అవసరమైన వారికి సహాయముచేయుట.

హైదరాబాదు స్త్రీల రక్షణ సంఘము (స్త్రీల రిలీఫ్ అసోసియేషన్) హైదరాబాదు రక్షణ సంఘము) హైదరాబాద్ రిలీఫ్ అసోసియేషన్!) గా మార్పుబడుటకు కారణమేమో నాకత్ దొరసానిగారు మాకు విశదముచేయగలరు. ఈ మార్పు నామముకు నాకు ఇష్టమే. నేను కోరిన ప్రకారము కేంద్ర సాంఘికసేవా సంఘమేర్పడి నప్పుడు ఈ సంఘము అందులో ఒక భాగము కాగలదు,

స్త్రీలచేతను ఈ ప్రశంసనీయమైన యత్నములకు నేను గౌరవము తెలుపకయుండజాలను. మానవ యూర్పావనము గొప్పబుద్ధివలననే అట్టి యత్నములు జరుగుచున్నవి. స్త్రీలకు సహాయము చేయుట మనకు ఈ విషయమున గర్వకారణమ్మేను. ఈ ప్రపంచమందు ప్రతిమానవుని క్షేమము ఆనతేకాదు (ముకుంతము—స్త్రీ యొక్క సహాయ్య) సహాయ్యమునై నదే ఆధారపడియున్నది. తిల్లికంటెను మించిన పోషకులులేరు. తల్లి స్త్రీ. భార్యకంటె సహాయకులేరు. అట్లే స్త్రీ పురుషులకు స్త్రీ సహాయ్యమును నియమమునకు విధానము. కాబట్టి మానవుకు ఇను గౌరవించవలెను. ఈ కాలస్థలమ పుత్రకరిస్ స్త్రీ పూజనీయులు. వారి సేవను తెల్పుటకు మాటలు కావలసినంత మహాప్రచే సినారు. నేను అచట యున్న నా దేశీయులును హిందువులుగాని దేశీయులును అందరమున్న సంఘము వారు నిర్వహించదలచుకొన్న మానసకర్మాద్యమములలో సంతోషముతో సాయపడుచుండ గలమని ఈ సభకు ఎమాతే పరిపిర వారిలో చెప్పుచున్నాను. సామాన్యముగా ఈ దేశము యొక్క నా ఋణపడివున్నయు, విద్యాభ్యాసిని బట్టియు, కష్టపడుచు సహాయము కోరు దరిద్రులకు సహాయపడుటయే అన్నిటికంటె శ్రేష్ఠమైన పూజయగుచున్నది.

నేను హైదరాబాదు రిలీఫ్ అసోసియేషను లో చేరగోరుచు ఇప్పటికి వేయి రూపాయలచందా నిచ్చెదను."

—

CASTOPHENE
REGD.

మలబద్ధము తొలగిపోవుటకు,
కడుపుకు బలమొసంగుటకును,
దివ్యౌషధము

మలబద్ధము మీ ఆరోగ్యమును చెరచును. తలనొప్పి, బలహీనత, జలుబు అజీర్ణము మొదలగునవి కలిగించును. దీనిని పోగొట్టుకొనుటకు కాస్టోఫీన్ తియ్యని మిఠాయివలెనుండు టాబ్లెట్ సుపయోగించుము, ఇది అన్ని బాధలతొలగించును ఆరోగ్యము. ... తొలగించును.

కాస్టోఫీన్ ... పనిచేయు ... ఇది ... అన్ని ... దొరుకును.

కాస్టోఫీన్ మానుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా,
పోస్టుబాక్సు నం. ౯౮. కరాచీ
కమిస్షనులందరి వద్దదొరకును.

Castophene ManufacturinzCo INDIA
P. O.B. No. 98. KARACHI

MODIE CO

—

రాజారాం మోహనరాయ్ గారి

శతవార్షికోత్సవము

—

పోయినసెల (సెప్టెంబరు) ౨౭ వ తేదీ ముగలు కొని నెలఆఖరులోపల భారతదేశమందు పలుతావులలో రాజారాంమోహనరాయ్ గారి శతవార్షికోత్సవము జరిగినది. హైదరాబాదు సికింద్రాబాదులుకూడ ఈ విషయములో వెనుకబడలేదు. ౨౭ వ తేదీనాడు సికింద్రాబాదు బ్రహ్మసమాజమువారు సాయంకాలముసభ జరిపిరి. సర్ అమీన్ జంగ్ బహదరుగారు అధ్యక్షత వహించిరి. ౬ గంటలకు బాలకృష్ణరావు బి. ఏ, బి. యల్ గారు ప్రార్థన జరిపిరి. తర్వాత జి. ఏ. చందావర్కార్ యం. ఏ. యం. ఆర్. ఏ. యస్. గారు "అమీన్ జంగ్ బహదరుగారిని అధ్యక్షత్వమునకై వరించుచు వారు ఇస్లాంవిజ్ఞాన పక్షమునను శేవరెండు సిమ్సునుగారు క్రైస్తవవిజ్ఞాన పక్షమునను రాజారాంమోహనుని స్మరణకై కూడుట లండనులో అర్చ్ బిషప్ అట్టివారుగారు; సర్ అల్బియన్ బెనర్జీగారును, సర్. భూపేంద్రమిత్రగారును మూడు మతముల పక్షమున రామమోహనుని గౌరవార్థమై కమిటీగా ఏర్పడినతీరున నున్నదనిరి.

మొదట సర్. అమీన్ జంగుగారు ఉపన్యసించుచు లేసెంటున్నగారి మరణమునకై చింత నుదెల్పిరి. పాశ్చాత్య విజ్ఞానమువలని లాభములను ఇండియాలో విజృంభించుచున్న నూతనజాతీయభావముయొక్క శుద్ధస్వరూపమును ప్రశంసించి రామమోహనుడు ఆజాతీయతకు మొదటిపునాదియని వక్కాణించిరి. తర్వాత జి. ఏ. చందవర్కారుగారు జీవితవిశేషముల నభివర్ణించి వారుగావించినమత, విద్యాసంస్కారములగూర్చి ముచ్చటించిరి. రామమోహనుడు హిందూ, ముసల్మాను, క్రైస్తవమతములు మూడును కలిసి అన్యోన్యమైత్రితోనుండునట్లుచేయు ఉపాయమునకై యత్నించెను. స్త్రీలస్వాతంత్ర్యమునకై పోరాడెను.

నవాబ్ నాజర్ యార్ జంగ్ బహదర్ గారు కూడ రామమోహనుని ప్రశంసించివారి జ్ఞాపకార్థమై మంచి గ్రంథాలయము నొకదానిని స్థాపించుట మంచిదని సూచించిరి.

ఆఖరున అధ్యక్షులవారు ఉపన్యసించిరి. వారు బ్రాహ్మమతస్థాపనము రాజాగారి గొప్పకృత్యమని వక్కాణించి దాని స్వరూపము నుగూర్చి కొద్దిగా ప్రశంసించిరి. ఈ ప్రపంచమందు అన్నిటికంటె మించినమూలశక్తి యొకటిగలదని ఒప్పుకొనని మతములేదు. అట్లు ఒప్పుకొన్నప్పుడు ఆశక్తిని సర్వేశ్వరునిగా భావింపకతప్పదు. ఆ శక్తికి పూజ చేయవలెనను తలంపున్న దానిఫలము. ఆ శక్తికి ఎన్ని పేర్లుంచినను అది ఒకటియే. ఈ భావముపై బ్రాహ్మమతము నిలిచి యున్నది.

అధ్యక్షోపన్యాసానంతరము వందనములతో సభ ౮|| గంటలకుముగిసెను. బ్రహ్మసమాజము ఉండువీధిని రాంమోహన్ వీధియని పిలిచిన బాగుండునని అందరును అనుకొనిరి.

హైదరాబాదులోను ఇట్లే రాంమోహన్ రాయ్ గారి శతవార్షికోత్సవము చక్కగా జరిగెను.

బాలికల ఉన్నతపాఠశాల

శాశ్వతనిధికి ద్రవ్యము

(ఒక విలేఖరి)

కీ॥ శే॥ డాక్టరు మల్లన్నగారి సతీమణి శ్రీమతి అహల్యాబాయిగారు ఈ పాఠశాలాస్థాపకులలో నొకరు శ్రీమతిగారు తమకు పాఠశాలవిషయములోగల యభిమానమువలన పాఠశాలయొక్క స్థిరమైన [శాశ్వత]పంథుగా నుపయోగించుటకై ఈ క్రింది మొత్తములను సంపాదించిరి —

	రు
ఒకీ-ఫ్ టికిట్ల విక్రియము ద్వారా ఖర్చులుపోగా	౧౦౦౦
డాక్టరు మల్లన్నగారి విరాళము	౫౦౦
శ్రీమహారాణీ చంద్రోలి సంస్థానము (మొత్తము ...లో)	౧౦౦
ఆలీజనాబ్ నవాబ్ ఫఖురుల్ ముల్కు బహద్దరుగారు	౨౦౦
శ్రీయుత ఎంకిలి వేంకటరామారెడ్డి దేశముఖు వడ్డెపల్లిగారు	౧౦౦
లేడి హైదర్ నవాజ్ జంగ్ బహద్దరు గారు	౫౦

మొత్తము రు ౧౯౫౦

ఇవిగాక శ్రీ శ్రీ ...స్వామి రాజాధిరాజ గీర్జి నరసింగగీర్జిగారు శాశ్వతనిధిక రెండువేలధనమును వాగ్దానమొనర్చిరి శ్రీమహారాణి [చంద్రోలి సంస్థానము] గారి మిగతి వాగ్దానముతో చేరి మొత్తము రు ౨౪౦౦ వాగ్దానములు. వసూలైన సైకము పై వివరముల ప్రకారము రు౧౯౫౦ కనుక మొత్తము రు ౪౩౫౦ లు శాశ్వతనిధి ఏర్పడినది వసూలైన సైకము పాఠశాలా కార్యనిర్వాహక సభాధ్యక్షులు గు శ్రీ శ్రీ రాజా వేంకటరామారెడ్డి బహద్దరు ఓ బి ఇ కొత్వాలుగారి పేర బ్యాంకులో నిలువయుంచబడినది

ఈ మొత్తమంతయు శాశ్వతనిధిగా నుండగలదు దీనిమీదవచ్చు మాత్రము పాఠశాల కార్యములకొరకు వెచ్చించబడవలయుననియు అసలులో ఖర్చుచేయరాదనియు నిశ్చయింపబడెను. ఇది చాల సంతోషావహమగు విషయము ఈ పాఠశాలకొరకు శాశ్వతనిధి నారంభించినవారలందరును కార్యకర్త్రియగు శ్రీమతి అహల్యాబాయి మల్లన్నగారును వందనీయులు

...బాలికలయభిమానమువలన ...లో ...వ్యయమునకు ... గల యంత ... కలదనియు శ్రీవిద్యాభిమానులగు వారందరు ప్రోత్సహింతురని నిశ్చయము.

అంధ్రనిధికి విరాళములు

కామారెడ్డి తాలూకాలోని ... అను జాగీరు గ్రామమునందలి సోదరులు అంధ్రనిధికి కేంద్రసంఘ ప్రచారకులగు శ్రీయుత మం॥ వేంకటేశ్వరరావుగారి ద్వారా దయచేసిన ఈక్రింది విరాళములను కృతజ్ఞతాపూర్వక వందనములతో నందికొనుచున్నాము —

	రు
శ్రీయుత తిరుమలరావు, పట్వారిగారు	౨
వేపమూర్తి కృష్ణయ్యగారు	౧
వర్తక సోదరులు	౨
శ్రీయుత శ్యామరావు మొకద్దంమాలిగారు	౧
శ్రీనివాసరావుగారు	౧
జనాబ్ కరీముద్దీన్ సా॥గారు	౧
శ్రీయుత కోటపల్లిసంగారెడ్డిగారు గు॥పట్వారి	౧

మొత్తము రు ౯

మాడపాటి హనుమంతరావు
కార్యదర్శి

మ ఘ వ నిజాంసంస్థానపురైల్వే

ప్రకటన

౧౯౩౩ అక్టోబరు ౧ నుండి పర్భణి పూర్ణా రైలుమార్గములో నుండు జింగనపూరు, ధర్మాబాదు స్టేషనులు ఆచోటులనుండి రోజుకు ౧౧ మణుగుల చొప్పున సామానుల ఎగుమతి దిగుమతుల నిమిత్తము మరల తెరువబడును సామానులను నేరుగా కావలసినను లేక మధ్యలో స్టేషనుకైనను పంపవచ్చును

(ఆజ్ఞచేత)

చీఫ్ కమర్షియల్ మేనేజరుగారి ఆఫీసు సికిందరాబాదు దక్కను తేది ౨౬ సెప్టెంబరు ౧౯౩౩ } చీఫ్ కమర్షియల్ మేనేజరు

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి వ్యాపారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను వ్యాపించియున్నందున విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు. అని వ్రాయుడు.

కోలు, ఖబూలియతులు

కిరాయి కావలసినవారికి అనుకూలమగునట్లు మంచి వస్తువులు వేసి, అందమగు కాగితముపై ముద్రించబడినవి. ౧౦౦కి రు ౨ లు. టపాఖర్చు లు ప్రత్యేకము.

ప్రామిసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి. ౧౦౦కి రు ౨ లు. టపా ఖర్చులువేరు. మరియు, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయ బడును.

రశీదు పుస్తకములు, చెక్కు పుస్తకములు పనిమాస్తాలు, టికెటు బుక్కులు, ఆహ్వానపత్రములు మొదలగునవి త్వరగ ప్రకాశము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండముద్రాక్షరశాల
త్రూపుబజారు, హైదరాబాదు

శ్రీలక్ష్మి పండ్లపొడి

[illegible]

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by C. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy